

కంట్రోల్ రూంను కలెక్టర్ సందర్శన

విశాలాంధ్ర-శ్రీకాకుళం : కొత్త కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. కంట్రోల్ రూంలో ఎంసిఎంసి, సోషల్ మీడియా, డిస్ట్రిక్ట్ కాంటాక్ట్ సెంటర్ 1950, కంప్లైంట్ మోనిటరింగ్ సెల్, పోలీసు కంట్రోల్ రూం, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, సీ-విజిల్ విభాగంలో ఎవరు ఏమి చేస్తున్నదీ వివరాలను అడిగి తెలుసుకొని ఆయా విభాగాల్లో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు, జిపియస్ వాహనాలు హాజరైన సమయాలను వెళ్లిన రూట్లను, తదితర వాటిని పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. కంట్రోల్ రూం సందర్శనలో ఆయా విభాగాల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కుమార్‌నాయక్‌కు నంది అవార్డు

విశాలాంధ్ర-పలాస: గ్లోబల్ క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో రాజమహేంద్ర వరంలో శుక్రవారం నిర్వహించిన ఉత్సవాలలో "దుర్దశ"ఒడియా నాటికను కాశీబుగ్గకు చెందిన కుమార్‌నాయక్ బృందం ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనకు గాను డాక్టర్ కుమార్ నాయక్‌కు ఉత్తమ నటుడుగా నంది అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ(న్యూఢిల్లీ) సభ్యురాలు డాక్టర్.ఎస్.పి.భారతి, ఎ.పి.మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి రెడ్డి, ఎ.పి.దృశ్య కళల అకాడమీ చైర్ పర్సన్ కుడుపూడి సత్య శైలజ, ఇండియా ఆఫ్రికా ట్రేడ్ కౌన్సిల్ కమిషనర్ కె.వి.రెడ్డి, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్,ఏ.పీ.వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండేల శ్రీరామ్మూర్తి, సినీ దర్శకులు మాగంటి ప్రసాద్ బాబు , ఫిలన్త్రో పిక్ ఆఫ్ ఇండియా సంస్థ అధ్యక్షులు అద్దంకి రాజాయోన్ పాల్గొన్నారు.

చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దు

రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చెబుతున్న బూటకపు హామీలను నమ్మొద్దని రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం మండలంలో బంటుకొత్తూరు, గరుడఖండి, లక్ష్మీపురం, బ్రాహ్మణతర్లా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి వాలంటీర్ల వ్యవస్థ పెడితే ఎందుకని ప్రశ్నించిన చంద్రబాబు టీడీపీ అధికారంలోకి వచ్చాక వాలంటీర్లకు 10వేల రూపాయలు ఇస్తామని చెప్పడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. పలాస నియోజకవర్గంలో అసమర్థులకు అధికారం కట్టబెడితే అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పలాసలో 200 పడకల ఆసుపత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రం, 700 కోట్ల రూపాయలతో ఇంటింటికి శుద్ధజలం సరఫరా చేస్తున్నామని గర్వంగా చెప్పుకుంటున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో తనను మరలా ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ ప్రచారం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస పంచాయతీలో టెక్కలి నియోజకవర్గం వైకాపా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాసరావు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ఆర్ ప్రభుత్వం హయంలో ప్రజలందరికీ కావలసిన సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నారని ఆయన అన్నారు. రాబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, పేడాడ తిలక్ ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ కిల్లి జగన్నాయుకులు (గోవిందరావు) మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు కోత సతీష్, వైకాపా నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా టీడీపీ ర్యాలీలు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ర్యాలీలు జోరుగా, హుషారుగా సాగాయి. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పాల్గొనగా కార్యకర్తలు, పార్టీ అభిమానులతో పెద్దఎత్తున సోంపేట మండలం జగతి కేశుపురం నుంచి మామిడిపల్లి పంచాయతీ రాజాం వరకు నిర్వహించిన బైక్‌ర్యాలీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన ఈ భారీ ర్యాలీ పాత్రఖండ, కర్తలిపాలెం, పాలవలస మీదుగా వచ్చి పాత జాతీయ రహదారి నుంచి శాసనాం, మామిడిపల్లి మీదుగా రాజాం వరకు సాగింది. వందలాది మందితో చేపట్టిన ఈ ర్యాలీలో కార్యకర్తల నినాదాలతో ర్యాలీ హోరెత్తింది. సాయంత్రం 6 గంటల నుంచి సోంపేట పట్టణంలో కళాశీ సంఘ భవనం నుంచి తెలగవీధి గుండా బజారువీధి మీదుగా మరో భారీ ర్యాలీ మెయిన్‌రోడ్డు గుండా శ్రీనివాస మహల్ జంక్షన్ వరకు విజయవంతంగా నిర్వహించారు. సోంపేట పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో డాన్సులు, స్టెప్పులతో హోరెత్తించారు. ఓపెన్‌టాప్ జీపులో కింజరాపు రామ్మోహన్‌నాయుడు, బెందాళం అశోక్ ఓటర్లను అభివాదం చేస్తూ సాగిన ఈ ర్యాలీలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. గాంధీ మండపం కూడలిలో ప్రజలను ఉద్దేశించి ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఐదేళ్ల అరాచక పాలన సాగించిన వైసీపీకి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. దోపిడీ, దౌర్జన్యాలు, పోలీస్ జులుంతో వైకాపా నాయకులు ఐదేళు పెట్రేగిపోయారని విమర్శించారు. స్వచ్ఛమైన ప్రజాపరిపాలన అందించి ప్రజాసంక్షేమానికి పాటు పడే తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ జగన్ పాలనకు ఓటేసి అనవసర కష్టాలు కొని తెచ్చుకోవద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నేతలు సూరాడ చంద్రమోహన్, బీన ఆనంద్, చిత్రాడ శేఖర్, మద్దిల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడు సమక్షంలో తెదేపాలో చేరిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మలగాం పంచాయతీలో పర్యటిస్తున్న రాష్ట్ర తెదేపా అధ్యక్షులు,టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో లక్కివలస పంచాయతీ గొలుగువానిపేట గ్రామం నుండి తుంబల నీలయ్య, సాహుకారి ధర్మారావు, సాహుకారి చంద్రశేఖర్, గొలుగు అప్పలరాజు, దుంపల కామయ్య, గొర్లె సింహాచలం, గొర్లె నూకయ్య, గొర్లె రామయ్య, గొర్లె నూకరాజు, గొర్లె నూకయ్య, తుంబల కామయ్య, తుంబల భాస్కర్, గొర్లె మల్లేష్, నుత్తు రాజుపిల్ల, నుత్తు యర్రన్న, చెక్క రాజయ్య, తుంబల యర్రన్న, సాహుకారి దిలీప్ కుమార్, గొల్ల రాజుపిల్ల, గొలుగు జంగమయ్య, గోర్లి దానేష్, తుంబల చిన్నారావు వైకాపా నుండి తెదేపాలో చేరారు. వారితో పాటు మండల అధ్యక్షులు, పంచాయతీ నాయకులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, తెలుగుయువత, తెలుగుమహిళ, ఐటిడిపి ప్రతినిధులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ దుష్పరిపాలనకు సమాధి తథ్యం

- టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు కూన రవి కుమార్

విశాలాంధ్ర -పొందూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దుష్పరిపాలన, నీచ రాజకీయాలకు ఈ ఎన్నికల తరువాత సమాధి తథ్యమని శ్రీకాకుళం పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ రాష్ట్ర పాలనా తీరుపై మండిపడ్డారు. మండల కేంద్రంలో నిర్వహించిన శంఖారావం ఎన్నికల ఇంటింట ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ఆదర్శమైన ఆంధ్రప్రదేశ్ ఐదేళ్ల పాలనలో జగన్మోహన రెడ్డి అప్పుల ఆంధ్రగా మార్చిన ఘనత ఈ సర్కారీ కి దక్కిందని ప్రజా కేరింతల మధ్య విమర్శల వర్షం కురిపించారు. అడ్డగోలుగా దోచుకుతిన్న రాష్ట్ర మంత్రులు అంతా ఈ ఎన్నికల్లో గెల్లంతు తప్పదని దేశం గాలులకుకొట్టుకుపోవడం తధ్యమని హెచ్చరించారు. రౌడీ గూండా దాదాలతో పెట్రేగిపోయిన ఈ దుష్పరిపాలన అంతం చేసేందుకు కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కోరారు. రాష్ట్రంలో రక్తపాతం సృష్టించి పిన తండ్రి హత్య కు కారకుడు అయిన జగన్మోహన రెడ్డిని గద్దె దించి గుణపాఠం చెప్పాలని తీవ్ర ఆరోపణలు చేశారు. ముందుగా స్థానిక కొత్తవిదిలో సుమారు40 కుటుంబాలకు కూన రవికుమార్ కండువాలును కప్పి స్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రంలో ఉన్న లావేటి వీధి,కొండక వీధి, ఐచ్ఛల వీధి,బరంపురం వీధి,మంగళ కాలనీ,ఆచంట వారి వీధి,గొల్ల వీధి, కస్పా వీధి, కచ్చేరి వీధి, శ్రీశైన వాడల మీదుగా రామ్మూర్తి నాయుడువీధి, కొత్త వీధి మహారాజా మార్కెట్ మీదుగా కనకల విదుల్లో వేలాది మంది తెలుగుదేశం కార్యకర్తల నడుమ కూన రవికుమార్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు,పట్టణ పార్టీ అధ్యక్షులుఅనకాపల్లి శ్రీరంగ నాయకులు,టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకులుసిపాన శ్రీ రంగనాయకులు, జిల్లా టిఎన్టియుసి అధ్యక్షులు గాడు నారాయణరావు, మండల టిఎన్టియుసి నాయకులు మొఖరసత్యనారాయణ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శివందాన మురళీకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బాడాన శేషా గిరినాయుడు, జిల్లా తెలుగు యువత సంయుక్త కార్యదర్శిబలగ శంకర భాస్కరరావు, రైతు నాయకులు కొండల రాజారావు, లచ్చిబోతు శ్రీనివాసరావులతో పాటు మండల ఎంపీటీసీలు సర్పంచులుతదితరులు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎన్నికలు స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు అంబేద్కర్ ఆడిటోరియంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ ఎలాంటి తప్పిదాలు, ఉల్లంఘనలు జరిగినా రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. పోలింగ్‌కు గంట ముందు మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ స్టేషన్లు పరిశీలించాలని సూచించారు. అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటూ, ఓటర్లు వరుస క్రమంలో వచ్చేలా చూడాలన్నారు. పోలింగ్ విధానాన్ని పరిశీలించి మైక్రో అబ్జర్వర్లకు ఇచ్చిన ఫార్మట్‌లోనే నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధానాన్ని , ఈవీఎం, వీవీ ప్యాట్లను వినియోగించే విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలి... వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు భారత ఎన్నికల సంఘం కల్పించిన హోం ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. భారత ఎన్నికల సంఘం అధిక అంగవైకల్యం (40 శాతం పైబడి) ఉన్న వారికి, 85 ఏళ్లు పైబడ్డ వృద్ధులకు ఇంటి దగ్గర నుంచే ఓటు వేసే హోం ఓటింగ్ సౌకర్యాన్ని అందుబాటులో తెచ్చిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు వినియోగించుకోవడం ముఖ్యమని చెప్పారు.

ఫారం-12డీ ద్వారా హోం ఓటింగ్... ఎన్నికలు జరిగే మే 13వ తేదీని దృష్టిలో ఉంచుకొని హోం ఓటింగ్‌కు ఆసక్తి ఉన్న వారి నుంచి ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 23 వరకు ఫారం-12డి దరఖాస్తులను సంబంధిత సిబ్బంది సేకరిస్తారని, దాని ఆధారంగా పోస్టల్ బ్యాలెట్ మాదిరిగా హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించా లన్నారు. హోం ఓటింగ్ విధానం ఇప్పటికే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు వర్తింప చేశారన్నారు. ఈసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లోనూ హోం ఓటింగ్ విధానాన్ని అమలుచేస్తుండటంతో మైక్రో అబ్జర్వర్ అధికారులు అందుకోసం అవసరమైన చర్యల్లో భాగంగా ఈశిక్షణను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

12డిపై అవగాహన... ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఈసారి ప్రవేశపెట్టిన 12డి విధానంపై నోడల్ అధికారులు ఐసీడీఎస్, మెప్మ పీడీలు అవగాహన కల్పించారు. 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగులు, కొవిడ్ బాధితులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం ఉందన్నారు. మే 5 నుంచి 8వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు ఓటింగ్ వేసే విధంగా వారి ఇళ్ల వద్దకు వెళ్లాలని, ఓటు వేసే సమయంలో అన్ని విధాలా సహకరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియను గోప్యంగా ఉంచాలని వెల్లడించారు. హోమ్ ఓటింగ్ సందర్భంగా చేయవలసిన.. చేయకూడని.. అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్జర్వర్లకు వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు, శిక్షణ కార్యక్రమాల సమన్వయకర్తలు బాలాజీ నాయక్, ఎం.కిరణ్ కుమార్, శేషగిరి రావు, బి.శాంతి శ్రీ, ఎం.సూర్య కిరణ్, దాదాపు 300 మందికి పైగా సూక్ష్మ పరిశీలకులు తదితరులు హాజరయ్యారు.

ఈప్రాంతాలన్నీ మేము అభివృద్ధి చేసినవే...

ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చిన్నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మలగాంతో పాటు పలు గ్రామాలు మేము అభివృద్ధి చేసినవేనని, వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడా అభివృద్ధి జరగలేదని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చంనాయుడు అన్నారు. శనివారం సాయంత్రం సంతబొమ్మాళి మండలం మలగాం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మలగం గ్రామం లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మంగళ హారతులు ఇచ్చి, పూలమాలలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం హయాంలో గ్యాస్ ధరలు, మందు ధరలు పెరిగాయని అన్నారు అలాగే ప్రతి ఖరీఫ్ సీజన్ ముందు వంశధార అధికారులకు ఈ ప్రాంతాలకు రప్పించి, కాలువలు మరమ్మతులు చేయించిన తర్వాత రైతులందరికీ పుష్కలంగా వంశధార నీరు అందేదని, అటువంటిది గత ఐదు సంవత్సరాలుగా మరమ్మత్తులు జరపడం లేదని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇప్పుడున్న 3000 పింఛను 4000 రూపాయలు చేస్తామని, అలాగే మహిళలందరికీ ఆర్టీసీ బస్సులు ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగులు వేయిస్తామని ఆయన అన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రజలకు మేము చేసిన అభివృద్ధి యువకులు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న మాజీ జడ్పీటీసి బాడన వెంకటరమణమ్మ, మలగాం పంచాయతీ మాజీ సర్పంచ్లు బుచ్చ మురళి, రట్టి పెరుమాళ్ళు, తెలుగుదేశం పార్టీ నాయకులు

సూరాడ దనరాజు, సూరాడ భీమారావు, పంగ అసిరినాయుడు, షవ్వాన ప్రసాదరావు, మోడీ రామచంద్రరావు, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, కర్రి రామిరెడ్డి, దూపాన క్రిష్టారావు, సూరాడ రాయుడు, శ్రీరంగం రాజులు, పిట్ట రాజులు, చింతాడ భీమారావు, టంకాల రామారావు, సూరపు లక్ష్మ నాయుడు, బాడన వసంతరావు, యంపల్ల జోగారావు, మెండ రామినాయుడు, తో పటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సురేష్ అన్నారు. శనివారం వజ్రపుకొత్తూరులో ఓటు హక్కుపై ర్యాలీని అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు విలువైన ఓటు హక్కును ఉపయోగించి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఎన్నుకునే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డి.టి గిరి, ఆర్.ఐ పవిత్ర, విఆర్‌వోలు వెంకటరావు, లక్ష్మణరావు, కూర్మారావు, ఇందిరా ప్రియదర్శినిలు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడ్డ అంతర్రాష్ట్ర ముఠా?

విశాలాంధ్ర-కొత్తూరు... పక్కనున్న ఒడిస్సా నుండి హెండ్ బ్యాగుల్లో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న అంతర్.రాష్ట్ర ముఠా సభ్యులను. శనివారం పోలీసులు పట్టుకున్నారు గునుపూర్ నుండి శ్రీకాకుళం వెళ్తున్న ఏపిఎస్ ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్‌ను ఆంధ్ర సరిహద్దు కడుం గ్రామం చెక్ పోస్ట్ వద్ద పోలీస్ ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రయాణికులు బ్యాగ్ లు తనిఖీ లు చేస్తుండగా ఐదుగురు వద్ద బ్యాగుల్లో గంజాయి ప్యాకెట్లు దొరికాయి బస్ తోపాటు వీరిని కొత్తూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరిని విచారణ చెస్తున్నట్లు ఏస్.ఐ. ఏం.ఏ అహమ్మద్ మీడియాకు తెలిపారు.

వేటకు విరామం..!

మత్స్యకారులకు కీలక ఆదేశాలు

విశాలాంధ్ర-కవిటి : సముద్ర జలాల్లో మోటారు, సంప్రదాయ బోట్ల ద్వారా అన్ని రకాల చేపల వేటను ఈ నెల 15 నుండి జూన్ 14-2024 వరకు అంటే మొత్తం 61 రోజుల పాటు వేటను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఈ నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ వారు ఆదేశాలు మేరకు శనివారం చిన్న కర్రివానిపాలెం, కొత్తపాలెం, బట్టివానిపాలెం గ్రామాల్లో ఫిషరీస్ డిపార్టెంట్ వారు పర్యటించి సొసైటీ అధ్యక్షులు వారికి పై విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు అర్జాల అప్పన్న మాట్లాడుతూ వేట నిషేధ కాలం సక్రమంగా అమలయ్యేలా కృషి చేస్తూ గ్రామంలోని వేట చేయు యజమానులకు ఈ విషయాన్ని తెలిసే విధంగా దండోరా వేస్తూ సముద్ర జలాల్లో యాంత్రిక పడవలపై వేటకు వెళ్లే మత్స్యకారులు నిషేధ ఉత్తర్వులను అనుసరించి మత్స్య అభివృద్ధి సహకరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫీల్డ్ మాన్ బాలాజీ, సాగర్ మిత్ర రాజేందర్, గోపి,హేమంత్, వీరాస్వామి, లక్ష్మీనారాయణ, దామోదర్, హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గంలో సంక్షేమ పాలన కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని చెన్నాపురం, బాడాం పంచాయితీల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ ఎన్నికల ప్రచారంలో కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో వున్న ధర్మాన కృష్ణదాస్‌ను, శ్రీకాకుళం ఎంపిగా బరిలో వున్న పేరాడ తిలక్‌కు మద్దతు పలికి, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు, ధర్మాన రామలింగం నాయుడు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, చెన్నాపురం సర్పంచ్, కొంక్యాన నర్సింహమూర్తి, ఎంపిటిసి, మల్లా విశ్వనాథం, వైసిపి నాయకులు, చింతు రామారావు, రాజాపు అప్పన్న, లుకలాపు రవికుమార్, బగ్గ రమణయ్య సురంగి నర్సింగరావు, బార్ల వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో 'శ్రీ విజయం' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక శ్రీ విజయం ఐఐటి, మెడికల్ అకాడమీ సంస్థకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో చక్కని ప్రతిభ కనబర్చారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి ఫలితాల్లో 464మార్కులు నుండి 450మార్కులు 28మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఎంపిసిలో ఎస్.కిరణ్‌కుమార్, 464మార్కులు సాధించగా, ఎం.తేజ స్వరూప్ 462, పి.కౌసల్య, కె.తనుష్మా 461, సిహెచ్.శ్వేత 460మార్కులు సంపాదించారు. వి.మీనాక్షి, జి.అఖిల, బి.నవీన్ 459మార్కులు, కె.మోహనరావు, బి.పార్ధ లలిత 458మార్కులు, పి.లక్ష్మీనారాయణ 457, బి,నిరంజన్, ఎం.శేషరత్నం 456మార్కులు సాధించారు. అలాగే బైపిసిలో ఎం.పురంధరేశ్వరి, ఎం.ద్రాక్షాయిణి 428మార్కులు కైవసం చేసుకున్నారు. అలాగే ఆర్.గున్నలక్ష్మీ, 424, ఎస్.ఝాన్సీ 423, టి.సంధ్యారాణి 421, ఎం.లిఖిత 420, బి.శరణ్య 419, కె.ధని 418, ఏ.సృజన 417, వై.రచన 415మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులందరికీ శ్రీ విజయం ఛైర్మన్, బోర జ్ఞానేశ్వరరావు, ప్రిన్సిపాల్, డీన్, కె.శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

వైసీపీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర -జలుమూరు/సారవకోట: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వం సాధ్యపడుతుందని .. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న సంక్షేమ అభివృద్ధి పాలనకు మద్దతు పలకాలని లిరాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్చార్జి నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు లు పిలుపునిచ్చారు. శనివారం సారవకోట మండలం జమచక్రం, కిడిమి పంచాయతీల్లో వైసీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. నాడు నేడు.. ఆరోగ్య సురక్ష.. నవరత్నాలు పథకాలలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు ద్వారా రాష్ట్రంలోని ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేరువయ్యారని... ప్రజల సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్ళుగా చేసుకుని సుపరిపాలన అందిస్తున్న ఇలాంటి ముఖ్యమంత్రి యావత్తు దేశంలోనే మరొకరు లేరని వీరు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ స్థాపించుకుందామని.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వీరు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో యువ నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇంటింటా కుంకుమ తిలకాలు, పూల దండలు, కర్పూర హారతులతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, పిఏ సిఎస్ అధ్యక్షులు గెల్లంకి వెంకట్రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, వైస్ ఎంపీపీ లు గుణుపరం రామారావు,అసిరయ్య, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, నిక్కు రాజశేఖర్, కొండాల బాబురావు గద్దిబోయిన గోవిందరావు రావాడ భాస్కరరావు, వెలమల సింహాచలం తో పాటు స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు సార్వకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు పర్యటన ఖరారు

హెలీప్యాడ్, సభాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-పలాస: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 15 సోమవారం పలాసలో జరిగే రోడ్ షో లో పాల్గొనేందుకు రానున్న దృష్ట్యా జిల్లా ఎస్పీ రాధిక పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న హెలీప్యాడ్ ను శనివారం పరిశీలించారు. చంద్రబాబ నాయుడు సాయంత్రం 4 గంటలకు వచ్చి రోడ్ షో మరియు బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఇందిరాచౌక్, రోడ్ చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఇందిరాచౌక్ వద్ద సభ నిర్వహణ జరగడానికి ఏర్పాట్లు చేయడంతో ఆ ప్రాంతంలో విద్యుత్ తీగల సమస్య ఉన్నట్లు గుర్తించి తగు ఆదేశాలు జారీ చేసారు. పార్కింగ్ స్థలాలు, వీఐపీ పార్కింగ్ ప్రాంతాలు గుర్తించి ఏర్పాట్లు చేయాలని డీఎస్పీ నాగేశ్వర రెడ్డి ని ఆదేశించారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని. చుట్టు బారికేట్లు ఏర్పాటు చేసి సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట సీఐ విజయానంద్, ఎస్ఐ పారినాయుడు, సిబ్బంది ఉన్నారు.

గ్రామ వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర -నరసన్నపేట: స్థానిక సచివాలయం-3కు చెందిన గ్రామ వాలంటీర్లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను స్థానిక మేజర్ పంచాయితీ ఈవో, సవర చిన్నారావుకు అందచేశారు. అనంతరం వాలంటీర్లు తీడ సీతారత్నం, బుద్దల రజని, యండమూరి పద్మ, దేవల్ల సంతోషి, గొటివాడ సంతోషి మాట్లాడుతూ గత కొంతకాలం నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని, అందుకే మేము రాజీనామాలు చేసి, ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు గూర్తి ఓటర్లకు తెలియచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, పొట్నూరు సాయిప్రసాద్, దండి జయప్రకాష్, ఎన్.సింహాచలం, ఎన్.భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

గౌతు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలన

విశాలాంధ్ర-పలాస: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలాస టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష అన్నారు.శనివారం ఆమె చంద్రబాబునాయుడు. పర్యటించే ప్రాంతాలు, హెలీప్యాడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, చంద్రబాబునాయుడు సభ విజయవంతం చేసేందుకు కార్యకర్తలతో పాటు పార్లమెంటరీ నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో మూడు పార్టీలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా నాయకులకు సూచించారు. ఆమె వెంట వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, పేర కట్ల విఠల్రావు, గాలి కృష్ణారావు, టంకాల రవిశంకరుప్తా. మల్లా శ్రీనివాస్, జోగ మల్లి పాల్గొన్నారు.

16 వందల బెల్లపు ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మండలంలో గల ఎంసీపీ కొత్తూరు గ్రామ సమీపంలో శనివారం నాడు దాడులు నిర్వహించి సుమారు 1600 లీటర్ల బెల్లపు ఊటలను ధ్వంసం చేసినట్లు డివిజనల్ టాస్క్ ఫోర్స్ సీఐ రామచంద్ర కుమార్ తెలియజేశారు. జరగనున్న ఎన్నికల దృష్ట్యా టెక్కలి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మెళియాపుట్టి మండలంలో ఎంసిపి కొత్తూరు గ్రామంలో దాడులు నిర్వహించి బెల్లం ఊటలను ధ్వంసం చేయడంతో పాటు సుమారు 35 లీటర్ల నాటుసారాను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారీ, విక్రయాలు నిషేదమని, ఎక్కడైనా ఎవరైనా అటువంటివి తయారు చేసినట్లయితే వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల జరగనున్న నేపథ్యంలో నాటుసారా విక్రయాలు జరిగితే తమకు సమాచారం అందివ్వాలని ప్రజలకు తెలిపారు. దాడుల నిర్వహించిన వారిలో ఆయనతోపాటు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూపర్ సిక్స్ తో అన్ని వర్గాలకు సంక్షేమం

విశాలాంధ్ర-ఆమదాలవలస: తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలు జరపనున్న సూపర్ సిక్స్ ఫార్ములా తో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలుగుదేశం పార్టీ మండల టీమ్ తెలిపారు. శనివారం బొబ్బిలి పేట గ్రామంలో సర్పంచ్ గొండు రమణమూర్తి ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలను ఇం టింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి తోనే అన్ని వర్గాలకు న్యాయం చెకూరుతుంద ని అన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలను అందించారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ పథకాలు ఉపకరిస్తాయని జిల్లా మహిళా అధ్యక్షులు మెట్ట సుజాత, మండల పార్టీ అధ్యక్షులు నూకరాజు, తమ్మినేని చంద్ర శేఖర్, సనపల డిల్లేశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, సనపల చల్లమనాయుడు, ఎండ అప్పలనాయుడు, సర్పంచులు ఎంపీటీసీలు, బిజెపి నాయకులు పాతిన గడ్డయ్య, అప్పా రావు, జనసేన ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి

వైస్సార్సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

విశాలాంధ్ర-కవిటి: జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైస్సార్సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ సాయిరాజ్ అన్నారు.ఈ మేరకు శనివారం మండలం లోని నెలవంక పంచాయితీ,కొమ్ము పుట్టుగ, మజ్జిపుట్టుగ, బైరెడ్ల పుట్టుగ, ఒడ్డిపుట్టుగ గ్రామాల్లో ఇంటింటి ఎన్నికలు ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తూ జనరంజకమైన పాలనా అంది స్తున్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.మళ్ళీ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా మరొకసారి అవకాశం ఇస్తే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. రాష్ట్రం సస్య శ్యామలం అవుతుందని,అభివృద్ధి లో ఆంధ్ర రాష్ట్రము దేశం లో ముందు వరుస లోకి తీసుకొస్తారని తెలియజేశారు.ప్రజలంతా మంచి నిర్ణయం చేసి ఇచ్ఛాపురం నియోజకవర్గం వైస్సార్సీపీ ఎం ఎల్ ఏ అభ్యర్థిగా పిరియ విజయ ను ఆశీర్వదించాలని కోరారు.వైసీపీ ప్రభుత్వం ద్వారా మీకు మంచి జరిగితే మరో మారు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్,రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వర రెడ్డి,ఇచ్ఛాపురం మండల ఎంపీపీ బోర పుష్ప, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహు, స్థానిక సర్పంచ్ గౌతమి కుమార్ మోహన్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, ఆర్ బి కే చైర్మన్ దువ్వు కృష్ణారెడ్డి, మండల జెట సి ఎస్ అధ్యక్షులు జల్లు యుగంధర్, ఎంపీటీసీ దుక్క దుదమ్మ, బెంధాలం జయప్రకాశ్, పూడి నీలచలం, బద్రి ప్రకాష్, ఎన్ని అశోక్, పూర్ణ చంద్రుడు, కాళ్ళ మనోజ్, సత్యం, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలకు సిద్ధమైన నువ్వలరేవు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి నువ్వలరేవు గ్రామం సర్వాంగ సుందరంగా తయారైంది.ఈ నెల14 నుండి తొమ్మిది రోజులు పాటు శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు బేహారాలు తెలిపారు.సామూహిక వివాహాలను ఎంతో అట్టహసంగా నిర్వహించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన నువ్వలరేవు అదే స్థాయిలో నవమి ఉత్సవాలు నిర్వహిస్తుంది.ఈ గ్రామంలో ప్రతీ ఏడాది జరిగే శ్రీరామ నవమి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలిరావడం జరుగుతుంది. ఇక్కడ సంప్రదాయాలకు ఆచారాలకు స్థానికులు పెద్దపీట వేయడం ఒడిస్సా సంస్కృతి అందరినీ ఆకర్షిస్తుంది.ఇప్పటికే గ్రామంలో విద్యుత్ అలంకరణలు, సింహద్వారాలకు ముస్తాబులు చేశారు.రామాలయాన్ని సుందరంగా తీర్చి దిద్దారు.

టీడీపీని గెలిపించండి

విశాలాంధ్ర-మందస: మండలం సిద్ధిగాం పంచాయతీ లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను టీడీపీ నాయకులు ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గౌతు శిరీషను ఎమ్మెల్యేగా, శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి రామ్మోహన్ నాయుడును ఎంపీగా గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్న,యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మండల టిడిపి అధ్యక్షుడు భావన దుర్యోధన అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రట్టి లింగరాజు,దేబాసిస్ పండా,లబ్బ రుద్రయ్య, కొర్రయి శ్యామ్ సుందర రావు,బొంగి శివ కృష్ణ, అందాల మోహనరావు, జోగారావు, కటారి కృష్ణ, వల్లభ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డివాడ పంచాయతీలో జై భారత్ అభ్యర్థి ప్రచారం

ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వరరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి: సంత బొమ్మాలి మండలం వడ్డివాడ పంచాయతీలో టెక్కలి నియోజకవర్గం జై భారత్ జాతీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బైవల్లి పరమేశ్వరరావు ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే జై భారత్ జాతీయ పార్టీ అధికారంలోకి రావాలని, ఆ పార్టీ స్థాపించిన జేడీ లక్ష్మీనారాయణ అధికారంలోకి రావాలని ఆయన కోరారు. మే నెల 13వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రలను టార్చ్‌లైట్ గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని కోరారు. అలాగే జై భారత్ జాతీయ పార్టీ కరపత్రాలను పంచిపెట్టి కార్యక్రమాలను తెలియజేశారు. కార్యక్రమంలో జై భారత్ జాతీయ పార్టీ యువకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

పలాసపురంలో దుద్ది శ్రీనివాస్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-సోంపేట : పలాసపురంలో శనివారంతో ముగిసిన శ్రీదత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా ప్రముఖ సంఘ సేవకుడు, రోటరీక్లబ్ అధ్యక్షుడు, హృదయం ఫౌండేషన్అధ్యక్షుడు, శ్రీశయన చైతన్యదీపిక ఎగ్జిక్యూటివ్ మెంబర్ దుద్ది శ్రీనివాసరావుకు ఆ గ్రామస్తులు నీరాజనం పలికారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా శ్రీనివాస్ 50వేల రూపాయలు వితరణగా అందించిన విషయం తెల్సిందే. అనేక సేవా కార్యక్రమాలు కూడా నిరంతరం చేపడుతున్న శ్రీనివాస్‌కు ఉత్సవ కమిటీ పెద్దలు దుశ్శాలువ కప్పి మెమెంటో అందించి వేద పండితుల ఆశీర్వచనాలతో దీవించారు.

జలుమూరులో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-జలుమూరు: మండలం యల మంచిలి గ్రామ వైసీపీ నాయకులు శుక్రవారం టీడీపీ అభ్యర్థి బగ్గు రమణమూర్తి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు వాన కనకయ్య, ఉప సర్పంచి కొర్ను జగ్గారావు, ఎంపీ టీసీ మాజీ సభ్యులు వాన శ్రీనివాసరావు, చెంచల కామేశ్వరరావు, తదితరులతో పాటు పలు కుటుంబాలు టీడీపీలో చేరాయి.

నేడు సత్సంగం

విశాలాంధ్ర-పోలాకి: సత్ప్రవర్తన కలిగేందుకు సన్మార్గంగా ప్రవర్తించేందుకు సత్సంగం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ స్వామి రామయోగి సేవాశ్రమంవ్యవస్థాపక అధ్యక్షులు చింతాడ విశ్వనాథం తెలిపారు. జరుగుతున్న కార్యక్రమానికి శివానంద ధర్మక్షేత్రం లయిదాం ప్రాంతం నుంచి ముఖ్య అతిథిగా యాలాల శ్రీనివాసరావు స్వామి హాజరు కానున్నట్లుతెలిపారు.అనేక ప్రాంతాల నుంచి హాజరుకానున్నఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో నారాయణ సేవ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చంద్రబాబు మోసకారి

- వైసీపీ గెలిచిన వెంటనే విశాఖను రాజధానిగా ఏర్పాటు చేస్తాం
- రాజధానిపై టిడిపి స్టాండ్ చెప్పగలరా?
- శ్రీకాకుళం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-అరసవల్లి: చంద్రబాబుది కుటిల బుద్ధి అని, ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట అని శ్రీకాకుళం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం వాకర్స్, క్రీడాకారులతో ఆత్మీయ సమావేశంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ మరో మూడు నెలల్లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా విశాఖ రాజధాని పైనే దృష్టి కేంద్రీకరిస్తామని తెలిపారు. రాజధానిపై తెలుగుదేశం పార్టీ స్టాండ్స్ ఏదో చెప్పగలరా అని ప్రశ్నించారు. అచ్చంనాయుడు గాని, కింజరాపు రామ్మోహన్ నాయుడు గాని కూన రవి కుమార్ గానీ వారి స్టాండ్స్ చెప్పగలరా అని ప్రశ్నించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ఇంకా వెనుక పడిపోవాలని చంద్రబాబు తాలూకా కుట్ర అని పేర్కొన్నారు. 1983 నుంచి టిడిపికి కంచుకోటగా ఉన్న జిల్లాకు ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేటాయించపోయినా జిల్లాలోని టిడిపి నాయకులు ఎందుకు నోరెత్తలేదని ధ్వజమెత్తారు. మా ప్రాంత సమస్యలపై మేము గొంతు ఎత్తితే మేము దుర్మార్గలం అంటూ చెబుతారు మా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న మీరే దుర్మార్గులని పేర్కొన్నారు. స్టేడియం నిర్మాణాన్ని కూలదోసింది టిడిపి కాదా అని ప్రశ్నించారు. స్టేడియం నిర్మాణానికి 12 కోట్లు నిధులు మంజూరు అయిందని వైసిపి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే స్టేడియం నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. చంద్రబాబు హయాంలో తలసరి ఆదాయంలో రాష్ట్రం 17 స్థానంలో ఉంటే ప్రస్తుతం 9వ స్థానానికి చేరిందని వివరించారు. చంద్రబాబు నాయుడుకు ఎప్పుడు ఎన్నికలు యావ తప్ప ప్రజా సంక్షేమం పట్టదని చెప్పారు. హైదరాబాదు లో నివాసమున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితులపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. శ్రీకాకుళంలో అభివృద్ధి గురించి మేము ఎక్కడైనా చెప్పగలము మీరు ఒక్క శాశ్వత అభివృద్ధి అయినా చేసామని చెప్పుకునే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. త్వరలోనే ఆమదాలవలస నుండి శ్రీకాకుళం వెళ్లే రోడ్డు కూడా పూర్తవుతుందని చెప్పారు. ఈ ఆత్మీయ సమావేశంలో తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, వైసిపి నాయకులు మెంటాడ స్వరూప్ ,సాదు వైకుంఠం, బిర్లంగి రామ్మోహన్ రావు, కొందాల గణేష్ , ఆబోతుల రామ్ మోహన్ , అరసవల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు లుకలాపు గోవింద రావు అలుగుబెల్లి నాగభూషణరావు, కాకవరపు శీజు , వైసీపీ నేతలు ఎస్. రాజశేఖర్ సుంకరి కృష్ణ దుంగ సుధాకర్ అందవరపు రమేష్ స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బి వి రవిశంకర్ కార్యదర్శి బి. దేవీ ప్రసాద్ గోలీ ఉమా మహేశ్వర రావు డాక్టర్ గంజి ఎజ్రా 2025 కాబోయే నడక సంఘం గవర్నర్ కొంఖ్యాన మురళీ మోహన్ డిప్యూటీ గవర్నర్ శాసపు జోగి నాయుడు, స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాకుడు మాజీ గవర్నర్ జి.ఇందిరా ప్రసాద్, స్టార్ వనిత క్లబ్ అధ్యక్షరాలు జి .లక్ష్మి మహిళా ప్రతినిధులు వాసంతి ,రామ్ బాయి ,స్రవంతి స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గురు ఆనందరావు ఎస్. సంజీవ రావు చలపాక సూర్యారావు పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు, దాడులకు పాల్పడితే సహించేది లేదు..

టిడిపి ప్రచార తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మందస ఎంపిపి డొక్కరి దానయ్య

విశాలాంధ్ర-మందస: ఎన్నికల ప్రచారంలో భాగంగా మందస మండల గిరిజన ప్రాంతంలో ఎంపీ కింజరాపు.రామ్మోహన్ నాయుడు, టిడిపి నాయకురాలు గౌతు.శిరీషా లు శుక్రవారం పర్యటనలో మండల వైయస్సార్సీపి నాయకులపై వ్యక్తిగతంగా, దుర్భాషలాడడం మరియు ఇళ్లపై దాడి చేసి గాయపరచడం ను మందస ఎంపీపీ డొక్కరి.దానయ్య, మండల వైయస్సార్సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.శనివారం మందసలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రచారంలో పార్టీ విధివిధానాలు, తమను గెలిపిస్తే ఎటువంటి అభివృద్ధి చేస్తామో తెలియజేయాలి తప్ప అప్రజాస్వామికంగా వ్యక్తిగత దాడులకు పాల్పడడం సరైన చర్య కాదన్నారు. తెలుగుదేశం నాయకులకు మందస మండలంలో పర్యటించేటప్పుడు ప్రజల మద్దతు రాష్ట్ర మంత్రి సీదిరి. అప్పలరాజు కే ఉన్నదనే విషయం అర్థం కావడంతో దాన్ని సహించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. వైయస్సార్సీపీ కు ప్రజల మద్దతును చూసి ఓర్వలేక కొంతమందికి నాటు సారా తాగబెట్టి దాడులకు ఉసిగొలుపుతున్నారని ఆరోపించారు. తమ నాయకుడు వైయస్సార్సీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మంత్రి అప్పలరాజు తాను చేసిన అభివృద్ధిని చెప్పుకుంటూ సక్రమంగా ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని రెండు చేతులు జోడించి ప్రజలకు ఓట్లు అడుగుతున్నారన్నారు రానున్న ఎన్నికల్లో మందస మండలం నుండి తమ నాయకుడు సీదిరి.అప్పలరాజు కు ప్రజలు బ్రహ్మరథం పట్టనున్నారన్నారు. వ్యాపారాల కోసం ఈ ప్రాంతాలకు వచ్చి ఈ ప్రాంత సంపదను దోచుకుంటున్నారని, ఈ ప్రాంతంతో టిడిపి నాయకురాలు గౌతు.శిరీషా కు సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రచారంలో ప్రజల నుండి టిడిపి కు తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో డబ్బుల సంచులతో తిరుగుతున్నారని పోలీసులకు పట్టుబడతారని హెచ్చరించారు. ప్రచారంలో ఇటువంటి అప్రజాస్వామిక చర్యలు టిడిపి నాయకురాలు గౌతు. శిరీష మానుకోకపోతే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీర.ప్రసాద్, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి దల్లి. జానకిరావు, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున.సూర్యరావు , మందస ఎంపిటిసి లు కంచి బెహరా, దువ్వు జగదీష్, పట్టణ అధ్యక్షులు సిందిరి.జగన్, గిన్ని.తిరుపతిరెడ్డి, వై. కృష్ణమోహన్, మద్దిల.రామారావు, మట్ట.ఆనందరావులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించటమే ధ్యేయం

గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు దుంగ సద్గుణ

విశాలాంధ్ర-గార: విలువలతో కూడిన విద్యను అందించటమే ధ్యేయమని గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు సద్గుణ శనివారం స్థానిక 80 అడుగుల కూడలి వద్ద గల ఓ హోటల్ లో జరిగిన కార్యక్రమంలో తెలిపారు. అధ్యక్షులు సద్గుణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఆశయంతో గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ స్థాపించామని, 30 మంది విద్యార్థినిలను దత్తత తీసుకున్నామని, ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ లో కార్పొరేట్ కాలేజీల్లో చదివిస్తూ, విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నామని, ఈ ఆర్గనైజేషన్ ద్వారా ఇటీవల వచ్చిన ఇంటర్మీడియట్ ఫలితాలను జీఇవో ఆర్గనైజేషన్స్ విద్యార్థినిలు అందరూ కూడా ఉత్తమ స్థానాలను కనబరిచారని తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుసుమలకు సన్మానం కార్యక్రమం నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. జిఇఓ ఆర్గనైజేషన్ కు సహకరించిన పుక్కల ఉమా, సాయిబాబా, స్వరూప్, సత్యవాణి, మణిశర్మ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ చైర్పర్సన్ పుక్కల ఉమా ఈ రోజు నలుగురు విద్యార్థినులను దత్తత తీసుకొని, వారు ఎంత వరకు ఉన్నత విద్యను అభ్యసిస్తే అంత వరకు కన్స్యూమర్ రైట్స్ ద్వారా చదివించడానికి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వారికి కూడా జీవో ఆర్గనైజేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో మొదటి సంవత్సరం ఎంపీసీ బి.తనూజా 464, కె వైష్ణవి 451, ఏ.మేఘన 461, ఎన్ .భార్గవి 462, బైపీసీ మొదటి సంవత్సరం పి.చాందిని 427/440, కీర్త ప్రియ 427/440 లు, రెండవ సంవత్సర విద్యార్థినులు సిహెచ్ .దివ్యతేజ శ్రీ 979, గాయత్రీ దేవ్ 971 మార్కులు సాధించి జిఈఓ ఆర్గనైజేషన్ తో పాటు, జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను చిరు సత్కారాలతో, ప్రశంసా పత్రాలను, బంగారు మెడల్స్ ను అతిరథ మహారధుల చేతుల మీదుగా అందించారు. ఉమా మణిశర్మ, గోపి, స్వరూప్, సత్యవాణి, గోపి, ఉర్లం శివతేజ తదితరులు జిఈఓ అధ్యక్షులు సద్గుణను అభినందించి సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు.

వైసీపీ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

- ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి...నన్ను గెలిపించండి.. ఎమ్మెల్యే శాంతి...

విశాలాంధ్ర-హిరమండలం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వం సాధ్యపడుతుందని .. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్న సంక్షేమ అభివృద్ధి పాలనకు మద్దతు పలకాలని పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని లోకొండ పంచాయతీ లోని తాళ్లపాడు, గోడియా పాడు, పూల కొండ, ముగడపేట, లింగ్ పురం, మామిడి జోల తదితరగిరిజన గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శాంతి వైస్సార్సీపీ నాయకులతో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ మాట్లాడుతూ.. నాడు నేడు.. ఆరోగ్య సురక్ష.. నవరత్నపథకాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు ద్వారా రాష్ట్రంలోని ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేరువయ్యారని... ప్రజల సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్ళుగా చేసుకుని సుపరిపాలన అందిస్తున్న ఇలాంటి ముఖ్యమంత్రి యావత్తు దేశంలోనే మరొకరు లేరని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ స్థాపించుకుందామని.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు అందవరం వెంకట్ సురేష్, వైస్ ఎంపీపీ ప్రతినిధి వి చిన్నారావు, సర్పంచ్ వి చిరంజీవి, డి ధనం జయరావు, మీసాల రామారావు, మీసాల శంకర్ రావు, బి అప్పారావు, పొట్నూరు సింహచలం, అల్లు కృష్ణా రావు, బి లింగయ్య, బుచ్చయ్య, యు కృష్ణా, బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కుల దూషణ తగదు

- మాజీ ఎంపీపీ జగపతి బహిరంగ క్షమాపణ చెప్పాలి
- కుల దూషణపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం
- యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు గద్దిబోయిన కృష్ణ యాదవ్

విశాలాంధ్ర-గార: ఇటీవల వెలమ కుల సామాజిక వర్గానికి చెందిన వానవానిపేట తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులు అప్పలరాజుతో జరిగిన సంభాషణలో మాజీ ఎంపీపీ గొండు జగపతి ఒక కులాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని యాదవ కుల సామాజిక వర్గ సంఘ అధ్యక్షులు గద్దబోయిన కృష్ణారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు పెద్దపాడు రోడ్డులో ఉన్న హారిక కళ్యాణ మండపం సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు భవనంలో యాదవ కుల సామాజిక వర్గ ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే కుల సామాజిక వర్గానికి చెందిన వాన వాని పేట అప్పలరాజుతో మాజీ ఎంపీపీ గొండు జగపతి యాదవ కుల సామాజిక వర్గాన్ని కించపరిచేలా వారి కులవృత్తిని జీవన విధానాన్ని అపహాస్యం చేస్తూ కించపరిచేలా మాట్లాడడం యాదవ కుల సామాజిక వర్గానికి తీవ్ర ఆవేదన కలిగించింది అన్నారు. బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా, ప్రస్తుత శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యుని తండ్రిగా ఉన్న గొండు జగపతి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు తక్షణమే జిల్లావ్యాప్తంగా ఉన్న యాదాక యాదవ కుల సామాజిక వర్గ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పి ఎన్నికల ప్రచారానికి రావా లని వారి డిమాండ్ చేశారు. జిల్లా జనాభాలో నాలుగవ స్థానంలో ఉన్న యాదవ కుల సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పకుండా వారి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని వారు తెగేసి చెప్పారు. ఇప్పటికే ఈ అంశంపై యాదవ కుల సామాజిక వర్గాన్ని చైతన్యం చేసేలా జరిగిన జరిగిన సంఘటనను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని త్వరలోనే జిల్లా, రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా ఈ అంశాన్ని తీసుకువెళ్తామన్నారు. పరిస్థితి మరింత తీవ్ర రూపం దాల్చకముందే మాజీ ఎంపీపీ గొండు జగపతి భే షరతుగా పెదపాడు గ్రామానికి వచ్చి క్షమాపణ చెప్పి ప్రచారానికి రావాలన్నారు. లేదంటే తగిన బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ నాయకులు, యాదవ కుల పెద్దలు బాగు దశరథ యాదవ్, బోర పాపారావు యాదవ్, గురు రవి యాదవ్, నక్క దేవానంద్ యాదవ్, సెనగల శ్యాంసుందర్ యాదవ్, పాలిన జగదీష్ యాదవ్, బొట్ట చంద్ యాదవ్, కరగాన రాజారావు యాదవ్, పల్లా శ్రీరాములు యాదవ్, కలగ పాపి యాదవ్, కలగ వెంకటబాబు యాదవ్, బొట్ట మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా సాంకేతిక ఉత్సవ్

టెక్ ఫెస్ట్ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడి బాలాజీ తదితరులు

విశాలాంధ్ర-ఎచ్చర్ల : ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ లో సాంకేతిక ఉత్సవ సందర్భంగా జరుగుతోంది. ఈనెల 12న టెక్నివెర్స్ 2కే 24 పేరిట ప్రారంభమైన ఈ ఉత్సవ్ 14వ తేదీతో ముగియనుంది శని వారం ప్రాజెక్టు ఎక్స్ పో పోస్టర్ ప్రజెంటేషన్ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ ప్రారంభించారు ఇంజినీరింగ్ ప్రథమ ద్వితీయ పియుసి విద్యార్థులు రూపొందించిన 90 ప్రాజెక్టులను 50 స్టాల్స్ లో ప్రదర్శించారు ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ మాట్లాడుతూ ఇలాంటి టెక్‌ఫెస్ట్ ల వల్ల విద్యార్థులు లో మరింత నైపుణ్యం పెంపొందుతుందని అన్నారు సృజనాత్మకంగా ఆలోచన తోటే విద్యార్థులు మరింత రాణించగలరన్నారు విద్యార్థులు సాంకేతిక నైపుణ్యంతో తయారుచేసిన ఈఫిల్ టవర్ మంచులో కూడా ఎలాంటి ప్రమాదం లేకుండా ప్రయాణించి డ్యూ యాక్సిడెంట్ కంట్రోలర్ నదిలో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ వ్యవసాయంలో సాంకేతికతను జోడించే స్మార్ట్ ఫీల్డ్ మేనేజ్మెంట్ విద్యుత్ ప్రమాదాల నివారణకు స్మార్ట్ పూల్ సేఫ్టీ సిస్టం తదితర ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ పాత్రుడు ఏవో ముని రామకృష్ణ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి బెస్ట్ కన్వీనర్ వాసు కో కన్వీనర్ దిలీప్ కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు

సృజనాత్మకతను పెంపొందించే స్నాత కోత్సవం

డాక్టర్ ఏ అంజని

విశాలాంధ్ర- ఆమదాల వలస: స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో చిన్నారుల స్నాతకోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదు వుతున్న నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యా ర్థులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన డాక్టర్ ఏ.అంజని (నెఫ్రాలజిస్ట్) మాట్లాడుతూ ఇటువంటి కిడ్స్ కాన్వకేషన్ కార్య క్రమాలు ఏర్పాటు చేయడం వలన పిల్లల సృజనాత్మకత పెరుగుతుందని తద్వారా పిల్లల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకో గలుగు తారని తెలిపారు. పాఠ శాల ప్రిన్సిపల్ ఎం తనీష్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పిల్లలు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడటం వాళ్ళ ఉపా ధ్యాయుల కష్టానికి ప్రతిఫలం అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థు లలోని సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్స హిస్తే ఎన్నో ఉన్నత శిఖరాలు అందు కుంటా రని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో పిల్లలు వివిధ రకాల నృత్యాలు, రైమ్స్ ,స్టోరీలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెఫ్రా లజిస్టుతొ పాటు ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్ వెంకటేష్, సీజీఎం జి ఆర్ వసంత, డివిజనల్ ఇంచార్జ్ సిహెచ్ .శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపి చెందిన 60 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - పొందూరు: పొందూరు పట్టణానికి చెందిన 60 దళిత కుటుంబాలు శనివారం సభాపతి సమక్షంలో ఆముదాల వలస నియోజకవర్గ పరిశీలకులు ఎం వి పద్మావతి పార్టీ కండువాలు కప్పి వైఎస్ఆర్ పార్టీలో ఆహ్వానించారు తెలుగుదేశం పార్టీలో ఉన్న వీరంతా జగన్మోహన్ రెడ్డి ఆశయాలు, ఆలోచనలు నచ్చి తాము వైసీపీలో చేరినట్లు వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం, ఎంపీ అభ్యర్థి పేడాడ తిలక్ గెలుపుకు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, పార్టీలో చేరిన క్యాడర్ స్పష్టం చేశారు.

వైసీపీ ప్రచారానికి విశేష ఆదరణ

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం బుషాభద్ర పంచాయతీలో వైసీపీ అభ్యర్థి పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు తదితరులతో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచారానికి విశేష ఆదరణ లభించింది. ఆయా గ్రామాల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పిరియా విజయను ఆదరించి తిలకం దిద్ది పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ జరగబోవు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు శిలగాన భాస్కరరావు, సర్పంచ్ నగిరి ప్రభావతి, మద్దు రాజారావు, ఉత్తరాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నేతలకు నెలరోజులే గడువు...

18 న నోటిఫికేషన్

విశాలాంధ్ర-ఆమదాలవలస: సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేందుకు నేతలకు నెల రోజులే గడువు ఉంది. ఇప్పటికే టికెట్ పొందిన అభ్యర్థుల తోపాటు టిక్కెట్లు దక్కని వ్యతిరేకులు, స్వతంత్రంగా పోటీ చే యాలనుకునే వారికి నెల రోజులు మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే వారి ప్రచారాలను ముమ్మరం చేశారు. వారి వారి అనుకూల వర్గాలతో సమాలోచనలు చేసి ప్రచార కార్య క్రమాన్ని విస్తృత పరుస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారా ల్లో నిమగ్నం కావడంతోపాటు పార్టీలో చేర్చుకునేందుకు అనుయాయుల ద్వారా పావులు కదుపు తున్నారు. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నది. అదే రోజు నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగు తుంది. ఈనెల 29వ తేదీన ఉపసంహరణకు గడువు ముగుస్తుంది. అదే రోజు అభ్యర్థుల జాబితాను ఎలక్షన్ కమిషన్ ప్రకటించనుంది. ఆముదాలవలస నియోజకవర్గంలో ఆముదా లవలస పట్టణంతోపాటు మండలం, సరుబు జ్జిలి, బూర్జ, పొందూరు మండలాలకు సంబం ధించి 1,92,560 ఓట్లు ఉన్నాయి. ఇందు లో సర్వీస్ ఓట్లు 2207, కాగా 18 నుంచి 19 సంవత్సరాల యువత 3648 మంది ఉన్నా రు. 80 ఏళ్ళు దాటిన వారు 3062, దివ్యాంగులు 2190మంది ఓటర్లు వున్నారు. ఇదా ప్రకటన తర్వాత చేరిన ఓట్లు 6554, ఇందు లో తొలగింపులు 3114, సవరణలు 2961 ఓట్లు వున్నాయి. ఈ మొత్తం ఓట్లు 259 పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వినియోగించుకోనున్నారు. హెుమ్ ఫ్రమ్ ఓటు ద్వారా 80 ఏళ్ల దాటిన వృద్ధులు వైకల్యం కలవారు ఆన్లైన్ దరఖాస్తు చేసుకుంటే మే 5వ తేదీ నాటికి పరిశీలించి ఓటు హక్కు కల్పించను న్నారు. మే 13వ తేదీ నాడు ఓటరు ఆయన ఓటు హక్కు వినియోగించు కోవలసి వుంది. ఇప్పటికే నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సన్నాహాలు చేశారు. పిఓలు, ఏపీవోలు, బి ఎల్ వో లు, రూట్ అధికారులు, జోనల్ అధికారులు అందరినీ సిద్ధం చేశారు. వీరికి సంబంధించి రెండు విడతలుగా శిక్షణ కూడా అందించారు. ఎన్నికలు సజావుగా సాగేందు కు పోలీస్ అధికారులు పాత నేరస్తులు, అల్ల ర్లకు దారి తీసే ముఠాలపై బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగం గా అన్ని ప్రధాన కూడళ్లలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధి కారులు చర్యలు చేపట్టారు. అటు నేతల ప్రచారానికి, ఓటరు తన ఓటు హక్కు విని యోగించుకోవడానికి నెలరోజులు మాత్రమే సమయం ఉంది. మే 13న నేతల భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంటుంది. జూన్ 4వ తేదీన నేతల భవితవ్యం బయట పడనుంది.